since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
16-04-2025
2

## చింతల్ నాగారం చెక్ డాం సందర్శించిన ఎమ్మెల్సీ కవిత...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని చెప్పడానికి ఇదిగో ఆనవాళ్లు అని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడ సమీపంలో మంజీర నదిపై నిర్మించిన చింతల్ నాగారం చెక్ డ్యామ్ ఆమె సందర్శించారు. బాన్సువాడ నియోజకవర్గం లో మంజీరా నదిపై ఇలాంటి 4 చెక్ డ్యాములు నిర్మించి రైతులు వాన కోసం ఎదురు చూడకుండా పంటలు పండించుకునేలా కేసీఆర్ చేశారన్నారు. బారాస పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బాన్సువాడ, బంగారు వాడగా మారింది అనడానికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఆశన్న గారి జీవన్ రెడ్డి ,బాజిరెడ్డి గోవర్ధన్ తో పాటు స్థానిక బారాస నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్, శివకుమార్ సూరి, రమేష్ యాదవ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేయాలి అన్నారు. అందరికీ న్యాయం జరిగేలా అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రిజర్వేషన్ ఫలాలు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగారెడ్డి, ఎల్లారెడ్డి యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడ బోనాల మహోత్సవంలో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన బోనాల పండుగలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులుపోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించిన పోచారం.ఈ సందర్భంగా అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని కోరుకున్న పోచారం.ఈ బోనాల పండుగలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారున్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, స్థానిక పాత్రికేయుడు దండు విజయకుమార్ ని బిఆరెస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. విజయ్ కుమార్ అనారోగ్యంతో ఉండడంతో బాన్సువాడ జర్నలిస్ట్ కాలనీ లో గల అతని స్వగృహానికి వెళ్లి ఆరోగ్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఉన్నారు. వీరితోపాటు బాన్స్ వాడ మలి దశ ఉద్యమకారులు బాన్సువాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్త, గంజివార్ చందు, అగ్లవే రాజు, గైని గంగారాం, భాస్కర్ గౌడ్, ఖాదర్, ఎర్ర వాటి సాయిబాబా, మహేష్, కృష్ణ, తదితర ,ఉద్యకారులు పాల్గొన్నారు..

# బహుజనులపై దాడులు చేస్తే సహించేది లేదు

### మాజీ ఎంపీపీ సాయిలు అండగాఉంటాం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



లింగంపేట్ మాజీ ఎంపీపీ సాయిలును మంగళవారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కామారెడ్డిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎల్లారెడ్డి సిఐ అకారణంగా అధికార పార్టీ నేతల మెప్పు పొందడానికి అన్యాయంగా సాయిలు పై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. బాధ్యత యుతమైన పోస్టులో ఉండి తప్పుడు పనులు చేసి పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శాంతియుతంగా మహానీయుడైన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహిస్తుండగా పోలీసుల అక్కడికి వెళ్లి ప్రశాంతతను చెడగొట్టి అల్లరి చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ప్రత్యక్షంగా టిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులను టార్గెట్ చేస్తూ పోలీస్ అధికారులు దురుసుగా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. ఇలాంటి దాడులకు టిఆర్ఎస్ శ్రేణులు భయపడరని ఎన్నో సంఘటనలు ఎదుర్కొని తెలంగాణను సాధించిన అనుభవం ఉందన్నారు ఉద్యమకారుడైన సాయిలుపై పోలీసులు దౌర్జన్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం దళితుడైన సాయిలుపై దాడి చేసిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు స్వార్థం కోసం అధికారులతో తప్పుడు పనులు చేస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. మాజీ ఎంపీపీ సాయిలుకు ఎలాంటి ఆందోళన చెందవద్దని పార్టీ అండగా ఉంటుందని అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరం అండగా నిలబడతామన్నారు. ఈ సమావేశంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, గాంధారి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు, గాంధారి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీ రావు, సదాశివనగర్ మండల బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రవణ్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, లింగంపేట్ మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ నర్సింలు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## గ్రామీణప్రాంత ఉపాధికోర్సులను ప్రవేశ పెట్టండి : డాక్టర్ బి.విఠల్ ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గ్రామీణ,ప్రాంతాలలో,నిరుద్యోగులకు ఉపయోగపడే ఉపాధి కోర్సులను ప్రవేశ పెట్టండనీ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఘంట చక్రపాణి ని కోరినట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ సచివాలయం లో కలిసి పలు అంశాలపైసమగ్రంగాచర్చించినట్లు తెలిపారు. నేడు ఇందిరాగాంధీ ఓపెన్,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్. ఆచార్య గంట చక్రపాణి ని కలిసిన ప్రభుత్వ, ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ నూతన సాంకేతిక విప్లవాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త కోర్సులను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా అందించాలని కోరారు. నిరుపేదలైన, బహుజనులకు ( బీసీలకు) వికలాంగులు ఫీ లేకుండానే ఉచ్చిత ప్రవేశం కల్పించాలని కోరారు. ఫీజ్ చెల్లించలేని స్థితి డిగ్రీ చేయలేక అనేక మంది గ్రామీణ ప్రాంతాలలోనీ బాలికలు, వికలాంగులు నిరక్షరాస్యులుగా మిగిలి పోతున్నారన్నారు. ఓపెన్,యూనివర్శిటీలో బడుగు బహీన వర్గాలకు చెందినవిద్యార్థినీ, విద్యార్థులు,వికలాంగులు అధిక సంఖ్యలో చదువుకుంటున్నారని తెలిపారు. వివిధ రకాల ప్రభుత్వ,ప్రయివేట్ పనులు, చేసుకుంటూ చదువుకోవడం వల్ల ఉపాధితో, పాటు,విద్యాభ్యాసం కోసం అంబేద్కర్ ఓపెన్,యూనివర్సిటీ ద్వారానే ఉన్నతచదువులు చదువుతున్నారని వివరించారు. అధిక ఫీ ఉండడం వల్ల పేద వర్గాలకు చెందిన పిల్లలకు, వికలాంగులు అందని ద్రాక్ష గా ఓపెన్, యూనిర్సిటీ విద్య మారిందన్నారు. భవిష్యత్ తరాలకు"విద్యా" వారసత్వాన్ని అందించే ప్రయత్నం మధ్యలోనే ఆగిన పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వైస్ ఛాన్సలర్ ఘంట చక్రపాణిస్పందిస్తూ సాంకేతిక, నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు .ఈకార్యక్రమంలో,మాజీ ప్రిన్సిపాల్ తుకారాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ వినయ్ కుమార్,భగవాన్ రెడ్డి, పాల్గొన్నారు.

## బొర్లంలో సింజంట కంపెనీ సీడ్స్ ఎం కె 7884, పల్స్ హైబ్రిడ్

# మొక్క జొన్న రైతు క్షేత్ర ప్రదర్శన విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ




సింజంట కంపెనీ ఉత్పత్తులు అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో కూడినవని సిజెంట కంపెనీ వాడిన అధిక దిగుబడి. సాధించవచ్చని బొర్లం గ్రామ రైతులు తెలిపారు. మార్కెట్లో చాలా తేలికపాటి నాణ్యతలేని కంపెనీలు చాలా వెలువడ్డాయని వాటినినమ్మిమోసపోవద్దని ,సింజంట కంపెనీ యాజమాన్యం బొర్ల0 గ్రామరైతులకుసూచించడం జరిగింది. అత్యధిక దిగుబడి సాధించిన రైతులను ఆ కంపెనీ యాజమాన్యం ఫీల్డ్ లోనే సన్మానం చేయడం జరిగింది. ఈ మీటింగ్ సంపూర్ణంగా విజయవంతం చేసినందుకు బొర్లం గ్రామ రైతులందరికీ మేము ఎల్లప్పుడూ మర్చిపోమని తమ కంపెనీతరఫునసాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కంపెనీ యాజమాన్యం తెలిపింది. బొర్లం గ్రామ రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింజెంట కంపెనీ టెరటరి మేనేజర్ అఖిల , డెవలప్మెంట్ అధికారి సింగరి సంతోష్ , రైతులు మోహన్ రెడ్డి గంగా హనుమాన్లు ,మన్నె విట్టల్ ,మంద శ్రీనివాస్,గాండ్లచిన్నసాయిలు ,మమ్మాయికాశీరాం,పెద్దపట్లోళ్లదేవేందర్రెడ్డి,ఖాదిరెడ్డి,రమేష్ ,జంగంసాయిలు ,సంఘంరాజిరెడ్డి ,గొబ్బురు బాల్ రెడ్డి ,మందకిరణ్ ,సాయి కృష్ణ ,సునుగురు సంతోష్. కురుమకృష్ణ,బోడమోహన్, దిలీప్ రెడ్డి,సద్దాంసయ్యద్మంజూర్ ,మన్నే రమేష్ఏదేరవికైరతిరామయ్య ,కైరతి సాయిబాబా, గ్రామంలోని రైతులుప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొనివిజయవంతం చేయడం జరిగింది.

## బొర్లంలో ఘనంగా 134వ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతివేడుకలుఉదయంనుండిమంగళహారతిలు డీజే తో గ్రామంలో ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు వక్తలువేడుకల సభలో గ్రామ ప్రత్యేక అధికారి నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సకల జనులకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల వారు పాటుపడాలని సభలో కోరారు ఆయన రాజ్యాంగంలో రచించిన ఆర్టికల్ ల ప్రకారమే దేశ ప్రజలందరూ సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు సభలో గ్రామ ప్రత్యేక అధికారికి సన్మానంనాగేశ్వర్ రావు కు పీటీగా ఉద్యోగం సాధించిన ఆనంద్ కు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోళ్ల సాయిలు,పంచాయతీ సెక్రెటరీ సాయికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నే అనిల్, గ్రామ మాజీ సర్పంచ్ కే .శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ నర్సింలు, గ్రామ పెద్దలుపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మన్నే చిన్న సాయిలు, గడ్డం సతీష్ గౌడ్, శివరాజులు, దళిత సంఘం నాయకులు మన్నె ఐకేపీ సాయిలు ,మమ్మాయి లక్ష్మణ్, సాయిలు, గుజ్జరి గంగారం ,డాక్టర్ సాయిలు, జోగోళ్ల ఆనంద్ ,కల్లూరి రాజారాం ,నాగభూషణం, ఎన్. మోహన్, కమ్మరి నర్సింలు,జోగోలమోహన్,మంజూరు, ఎన్. భాస్కర్ ,నాగరాజ్ ,మోచి గంగారాం ,పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుక...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తులు అర్థం ప్రభావతి వరలక్ష్మి- అర్థం శేఖర్ గుప్తా వారి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుక నిర్వహించారు.అంతకుముందు అమ్మవారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం,పుష్పా భిషేకం, చేపట్టి ధూప,దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు.కాలనీ మహిళలచే సామూహిక కుంకుమార్చన చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పల్లెకి సేవ, భజన కార్యక్రమం చేపట్టారు. అన్నప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వారిపై వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు కమిటీ ప్రతినిధులు బాసం కాశీరాం, నరేష్, శ్రీనివాస్, కోటగిరి రవికుమార్ తో పాటు మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## కెసిఆర్ మంచోడు కావచ్చు..నేను కొంచెం రౌడీ టైప్ : ఎమ్మెల్సీ కవిత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

టిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంతమంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బి ఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరిని వదలబోమని హెచ్చరించారు. కేసీఆర్ మంచోడు కావచ్చు .నేను కొంచెం రౌడీ టై ప్ అని వ్యాఖ్యానించారు. టిఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న నాయకులైన, అధికారులైన, వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటామని పేర్కొన్నారు.కేసులు పెట్టించి పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదన్నారు. వరంగల్ రజతోత్సవ సభ నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలో మంగళవారం నిర్వహించిన బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశంలో కవిత మాట్లాడారు.బాన్సువాడలో గులాబీ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు .బి ఆర్ఎస్ ను మోసం చేసినవారికి తగిన గుణపాఠం చెప్తామని కవిత హెచ్చరించారు. 27న వరంగల్ కేంద్రంగా నిర్వహించే బారాస రజతోత్సవ మహాసభకు ఇంటికొకరు చొప్పున తరలిరావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అంటేనే మాట తప్పే పార్టీ..కాంగ్రెస్ అంటేనే మాట తప్పే పార్టీ అని ,ఇక్కడి నాయకులు డబ్బు కోసమే ఆ పార్టీలోకి వలస వెళ్లారని కవిత ధ్వజమెత్తారు.



బాన్సువాడ నియోజకవర్గంలో బి ఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, కార్యకర్తల జోలికి ఎవరు వచ్చినా ఊరుకోమని హెచ్చరించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేయలేదని, ప్రజలకు మంచి అభివృద్ధి చేశామన్నారు.కొందరు పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలను భయపెట్టిస్తే భయపడేది లేదని హెచ్చరించారు. 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని అన్నారు.

### త్వరలో బాన్సువాడలో ఉప ఎన్నికలు.. :

త్వరలోనే బాన్సువాడకు ఉపయోగించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యేలు ఆశన్న గారి జీవన్ రెడ్డి ,బాజిరెడ్డి గోవర్ధన్ లు వ్యాఖ్యానించారు. ఇందులో పోచారం ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచరానికి బాన్సువాడ ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. కేసీఆర్ పాలన స్వర్ణ యుగం అయితే... రేవంత్ రెడ్డి పాలన దరిద్ర పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, ఎర్రవటి సాయిబాబా, రమేష్ యాదవ్, శివకుమార్ సూరి, బోడ చందర్, గౌస్, చందు ,మహేష్, ఆనంద్ గౌడ్ ,సాయిలు, నర్సింలు ,కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని పెద్ద మల్లారెడ్డి గ్రామసొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ కోరారు. బిక్కనూర్ మండలం ఇస్సన్నపల్లిలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డిసీఈఓ మోహన్ గౌడ్, మాజీసర్పంచ్ రాములు, వైస్ చైర్మన్ విట్టల్, డైరెక్టర్ రాములు, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ డైరెక్టర్ కిష్టారెడ్డి, శివరాములు, యాదగిరి గౌడ్, తిరుమల స్వామి, ఇసన్నపల్లిఏఈఓ ప్రియాంక, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని బాన్సువాడ పట్టణంలో రెండో మహాసభ నిర్వహించి ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు .కామారెడ్డి జిల్లా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్. దశరథ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సోఫియా, సంగీత ,మల్లమ్మ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కార్యదర్శిగా వెంకటేష్, చాంద్ పాషా, కోశాధికారిగా సరిత, ముఖ్య సలహాదారులుగా దుబాస్ రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సల్మా బేగం, నాగిరెడ్డిపేట్. బాసు, నిజం సాగర. సాయిలు, పిట్లం.. స్వరూప, కొడంగల్. నాగోని, బిచ్కుంద. కిషన్ ,బాన్సువాడ. విజయలక్ష్మి, నసూర్లబాద్. అక్బరుద్దీన్, లింగంపేట్ .లక్ష్మీ ,తాడ్వాయి. బాలమణి ,బిక్నూర్ .రాజమణి, రాజంపేట.సిద్ధమ్మ ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఆధ్వర్యంలో డిప్యూటీలేబర్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నందిపేట్ కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు తొలగించారనీ, పాలిటెక్నిక్ లో కొత్తగా వచ్చిన ఏవో ప్రిన్సిపాల్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారనీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు చాలామంది అధికారులు ఒచ్చుకుంటూ పోతూ ఉంటారు కానీ ఇప్పటివరకు ఎవరు వారి మీద ఎలాంటి అభియోగాలు పెట్టకుండా ప్రశంసలు పొందారు కానీ ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఏవో వారిపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి పనిచేస్తున్న సర్వీసులో ఇలాంటి రిమార్కు లేకుండా పనిచేసిన కార్మికులను తొలగించే దాంట్లో మతలబు ఏమిటనీ, కార్మికుల జీవన ఉపాధి పైన దెబ్బతీయడం అంటే కక్ష సాధింపు చర్యకు పాల్పడ్డట్టే అవుతుందన్నారు. వారిపైనే కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం సరైనది కాదన్నారు. సమస్యను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని, పాలిటెక్నిక్ వద్ద టెంటు వేసి అక్కడే నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూదేవి, హనుమందాస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌లు బాధితులకు అప్పగింత



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న పది మొబైల్ ఫోన్లు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి పట్టు కున్నారు.మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితులకు ఫోన్ లను సీఐ వెంకటనారాయణ అప్పగించారు. బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమలలో మరో అపచారం

తిరుమల:

తిరుమలలో మరో అపచారం జరిగింది. ఓ వ్యక్తి డ్రోన్ కెమెరాతో శ్రీవారి ఆలయంపై షూటింగ్ చేశాడు. ఇది గమనించిన భక్తుల టిటిడి విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అధికారులు మహారాష్ట్రకు చెందిన ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అ తర్వాత అతన్ని పోలీసులకు అప్పగించారు. శ్రీవారి ఆలయంపై డ్రోన్ ఎగరవేసి సదరు వ్యక్తి 15 నిమిషాల పాటు చిత్రీకరించినట్లు గుర్తించారు. కాగా, కొద్ది రోజుల క్రితమే తిరుమలలో ఘోర అపచారం జరిగిన విషయం తెలిసిందే. ముగ్గురు వ్యక్తులు పాద రక్షలతో ఆలయం వరకూ వచ్చారు. సిబ్బంది వారిని గుర్తించి పాద రక్షలు విప్పించారు. కొండపై ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు.

## వివక్షత లేని విద్యా విధానం కోసం పోరాడాలి



తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) సరిత పిట్ల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార ఇండియన్ ఐన్స్టిన్, ఇండియన్ చేగువేరాగా పేరు గాంచిన అమరవీరుడు జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా బహిరంగ సభను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత పిట్ల మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ లలో, కాలేజీలో, మహిళా విద్యార్థుల పట్ల, పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల వివక్షతను, దాడులను, హాస్టల్లో, కాలేజీల్లో, నగరంలో ప్రజల మధ్య వివక్షతను కల్లారా చూసిన వ్యక్తి వాటికి వ్యతిరేకంగా పోరాడి వివక్షత లేని విద్య అందినప్పుడే సమాజం ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందని, పోరాడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఒక్క కాలేజీలోనే కాకుండా హైదరాబాద్ నగరంలోనీ చాలా బస్తీల్లో ఉన్న ప్రజల ఇండ్లను గుండాలు కబ్జా చేయాలని చూస్తే తరిమికొట్టిన చరిత్ర జార్జి రెడ్డి ది అన్నారు. జాతీయం అంతర్జాతీయ రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశోధన చేస్తూ చేగువేరా, భగత్ సింగ్ స్ఫూర్తితో అటు చదువులో న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ లో ఉద్యోగం వచ్చిన వదులుకొని ఈ సమాజ మార్పు కోసం, విద్య విధానం మారాలని, శాస్త్ర విద్య కావాలని పోరాడని అన్నారు. విద్యలో కుల వివక్షత, మత వివక్షత, ఆర్థిక అసమానతలు పోవాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలని పోరాడిన వ్యక్తి జార్జ్ అని కొనియాడారు. సాంకేతిక రంగం నేడు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉంటే నేటి పాలకులు మూఢనమ్మకాలు, జ్యోతిష్య శాస్త్రాలను పాఠ్యపుస్తకాలు చేర్చడానికి తహతహలాడుతున్నారని విమర్శించారు. విద్య వ్యవస్థను ఇంకా వందేళ్లు వెనుకకు నెట్టడానికి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి ఇలాంటి విధానాలను విద్యలో జోపించడానికి కుట్రలు చేస్తున్నారని, దిన్ని విద్యార్థులు అర్థం చేసుకొని విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. సినిమా నటి, నటులకు, ఐపీఎల్ లో ఆడే క్రీడాకారులకు కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది అలాంటి వారిని కాదు మనం తీసుకునేది, ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, జార్జిరెడ్డి, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి ఎంతో మంది మేధావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మాజీ పి డి ఎస్ యూ నాయకులు జి. రమేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక పోరాటాల నిర్వహించి మెడికల్ కళాశాల, తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటు, అనేక సంక్షేమ హాస్టల్స్ సాధించుకోవడం జరిగిందని అన్నారు. మాజీ పి వై ఎల్ నాయకులు సాయిబాబా విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమాజంలో ప్రతి విద్యార్థి ప్రశ్నించే విధంగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు నిఖిల్, హుస్సేన్, రాహుల్, నగర నాయకులు సాయికిరణ్, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశాయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయ్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత మంగళవారం పట్టణంలోని విఆర్ దేశాయ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం విఆర్ దేశాయ్ కుమారుడు ప్రీతం దేశాయ్ ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ కవిత విఆర్ దేశాయ్ కుటుంబాన్ని పరామర్శించారు.ప్రీతం దేశాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భగవంతుడు ప్రీతం ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, నాయకులు గిర్దావార్ గంగారెడ్డి, పిఆర్ టియు నాయకుడు రవి కిరణ్,నాయకులు రవీందర్ యాదవ్,రజాక్,సాలురా షకిల్,గుమ్ముల అశోక్ రెడ్డి, నక్క లింగారెడ్డి,రుద్ర సత్యనారాయణ, విద్యాసాగర్,తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదలపై జాగ్రత్తలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అగ్ని ప్రమాదలపై తీసుకోవలసిన జాగ్రత్తలను బోధన్ అగ్ని మాపక కేంద్ర అధికారి శ్రీనివాస్ అగ్నిమాపక వారోత్సవాలలో వివరించారు.అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా బోధన్ పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదాలకు గల కారణాలను, అగ్ని నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. నిషేధించిచబడిన ప్రదేశాల్లో సిగరెట్టు తాగకూడదని, వెల్డింగ్ ,కటింగ్ సోల్డరింగ్ వంటి వేడిమినీ పుట్టించే పనులు చేసేటప్పుడు కచ్చితంగా అగ్ని సహాయకుని పర్యవేక్షణలో జరపాలని సూచించారు.అగ్నిమాపక సాధనాలను ఎల్లవేళలా పనిచేసే విధంగా ఉంచాలని, చమరు,గ్యాస్ లీకులను సమర్ధవంతంగా అరికట్టాలని, మరమ్మతులు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమలో బోధన్ రైల్వే స్టేషన్ మేనేజర్ రాములు, ఆర్టీసీ డిపో మేనేజింగ్ విశ్వనాథ్ ,ఫైర్ సిబ్బంది శ్రీనివాస్,ఆనంద్,రాహుల్ , మోసిన్ ఖాన్ పాల్గొన్నారు.

## .మంధర్నాలో జగద్గురు పాదుకా దర్శనం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలుర మండలం లోని మందర్న గ్రామం లో జగద్గురు నరేంద్రచార్య మహారాజ్ పాదుకా దర్శనం కార్యక్రమాన్ని నేడు ఏర్పాటు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నరేంద్రా చార్యా మహారాజ్ ఆధ్యాత్మిక ప్రసంగాన్ని చేస్తారు. మనిషి జీవితంలో ఆధ్యాత్మిక విలువల గురించి వివరిస్తారు. అనంతరం దాతృత్వ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పెద్ద పోచమ్మ ఆలయ నిర్మాణం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో పట్టణ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్ద పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.ఆలయ గర్భగుడి పనులు పూర్తయి స్లాబ్ వరకు చేరింది. త్వరలో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్ కోశాధికారి గమరపేట శ్రీనివాస్ తెలిపారు.

## మే 15 నుంచి సరస్వతీ పుష్కరాలు

**హైదరాబాద్ :** వచ్చేనెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు (సుమారుగా 12 రోజులు) భూపాలపల్లి జి ల్లా కాళేశ్వరంలో 'సరస్వతీ పుష్కరాల'ను నిర్వహిస్తున్నామ ని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నా రు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరా లు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, ప్రరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం లో ప్రారంభించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎండోమెంట్స్) శైలజా రామయ్యర్(ఐఏఎస్), కమిషనర్ శ్రీధర్(ఐఏఎస్), ధార్మిక పరిషత్ అడ్వైయిజర్ గోవింద హరి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆలయ ఈఓ మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో సరస్వతీ పుష్కరాలు నిర్వహించామని, ఇప్పుడు కూడా అవకాశం తమకు రావడం ఆ భగవంతుడి ఆశీస్సులున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

TIMES OF VARTHA (16-04-2025)_times of varha main (13-2).qxd 4/16/2025 8:30 AM Page 4



# పోచారం నమ్మక ద్రోహి, వెన్నుపోటు దారుడు

- తెలంగాణ పాలిట కేసీఆర్ దేవుడు
- పోచారం లక్ష్మీ పుత్రుడు కాదు, శని పుత్రుడు, పార్టీలు మార్చే ఊసరవెల్లి
- క్రషర్లు, ఇసుక దందా కోసం పార్టీ మారిండు
- జెండాలెన్ని మార్చినా అవినీతే పోచారం అసలు ఎజెండా
- మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే తెలంగాణకు వెలుగు
- ఓరుగల్లు రజతోత్సహ సభ కాంగ్రెస్ దుష్ట పాలనపై యుద్ధభేరి
- బీఆర్ఎస్ రజతోత్సహ సభ సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మాజీమంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నమ్మక ద్రోహి, వెన్నుపోటు దారుడు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. బాన్సువాడలోని భారత్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సహ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పాలిట కేసీఆర్ దేవుడు, బాన్సువాడ పాలిట పోచారం బకాసురుడు, ప్రజల పాలిట నరకా సురుడు అని నిప్పులు చెరిగారు. పోచారం శ్రీనివాసరెడ్డిని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీ పుత్రుడు అని ప్రేమగా పిలిచే వారన్నారు. అయితే ఆయన లక్ష్మీ పుత్రుడు కాదని, శని పుత్రుడని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్... పోచారం శ్రీనివాసరెడ్డిని ఎంతో గౌరవించారని, తెలంగాణ తొలి మంత్రివర్గంలో ఆయనకు సముచిత స్థానం కల్పించారని, రెండో సారి అధికారం చేపట్టిన తరువాత అసెంబ్లీ స్పీకర్ గా అవకాశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బాన్సువాడ నియోజకవర్గం కోసం పోచారం శ్రీనివాసరెడ్డి ఏది అడిగినా కాదనకుండా ఇచ్చారన్నారు. ఇక్కడ కట్టించిన పదివేల ఇండ్లు కేసీఆర్ దయ అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ను అడిగి ప్రతిరోజు ఏదో ఒక జీవో తీసుకున్న పోచారం పార్టీ ఆపదలో ఉన్న సమయంలో కాంగ్రెస్ లో చేరి తీరని ద్రోహం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారం బాన్సువాడ సౌభాగ్యం కాదని ఇక్కడి ప్రజల దౌర్భాగ్యమని, తడిగుడ్డతో గొంతు కోసే రాక్షసుడని, నమ్మినోళ్ళను నట్టేట్లో ముంచే నమ్మక ద్రోహి, అన్నం పెట్టిన చేతికే సున్నం పెట్టే వంచకుడని ఆయన ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే పోచారం లాంటి విశ్వాస ఘాతకులను ప్రజలు క్షమించరన్నారు. క్రషర్లు, ఇసుక దందాలకు కక్కుర్తి పడి పార్టీ మారిన పోచారం తల్లి పాలు తాగి తల్లి రొమ్ముపైనే తన్నిన నీచుడని, పోచారం తరచూ పార్టీలు మార్చే ఊసరవెల్లి అని, ఆయన పులి కాదు.. తిన మరిగిన గండుపిల్లి అని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. పసుపు జెండా ఇంట్లో పెట్టి గులాబీ జెండా పట్టిండనీ, ఇప్పుడు గులాబీ జెండా వదిలి మూడు రంగుల జెండా పట్టిండనీ, జెండాలెన్ని మార్చినా అవినీతే పోచారం అసలు ఎజెండా అని ఆయన ఆరోపించారు.-త్వరలోనే బాన్సువాడ ఉప ఎన్నిక త్వరలోనే బాన్సువాడకు ఉప ఎన్నిక రావడం ఖాయమన్నారు. పోచారం ఘోరంగా ఓడడం, డిపాజిట్లు కూడా గల్లంతు కావడం, ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచారాన్ని బాన్సువాడ ప్రజలు పంచె ఊడిపోయేలా ఉరికించి కొట్టడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. పల్లెలన్నీ ఓరుగల్లు బాట పట్టాలి వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చాలా ముఖ్యమైనదన్నారు. బీఆర్ఎస్ రజతోత్సహం చారిత్రిక ఘట్టమన్నారు. చీకట్లు ఆవరించిన ప్రతీసారి ఆ చీకట్లను చీల్చుకుంటూ వెలుగులోకి వచ్చిన ధీర చరిత్ర బీఆర్ఎస్ ది అన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ తెలంగాణ ద్రోహులపై పూరించనున్న యుద్ధ భేరి అని, ఆపద సమయం లో గులాబీ సైన్యం మరింత కఠోరంగా పని చేసే కేసీఆర్ కు కొండంత అండగా నిలవాలనీ, 27న పల్లెలన్నీ ఓరుగల్లు బాటపట్టాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగమని, కాంగ్రెస్ పదాహారు నెలల పాలన రాతియుగాన్ని గుర్తుకు తెస్తున్నదని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. కేసీఆర్ చావు నోట్లో తల పెట్టి సాధించిన తెలంగాణ నేడు గుంటనక్కల పాలైందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గుంట నక్కల పాలన వల్ల తెలంగాణ పరువు పోతున్న దన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు కావాలని ఓడించలేదని, కాంగ్రెస్ కుట్ర చేసి అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో హామీ ఇవ్వకపోయినా ఎన్నో పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ రావాలంటే కేసీఆర్ మళ్లీ రావాల్సిందేనని అన్నివర్గాల ప్రజలు తీర్మానించుకున్నారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యువకుల రక్తదానం

## 50మందికి పైగా రక్తదానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ప్రమాదంలో గాయపడి రక్తం అవసరమున్నవారికి, తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం ఎడపల్లి మండల కేంద్రంలోయువకులు స్వచ్చందంగా రక్తదానం చేసారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ఉద్యోగి నవీన్ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసారు.ఈ క్యాంప్ లో పెద్ద ఎత్తున స్థానిక యువకులు స్వచ్చందంగా పాల్గొన్నారు.యువకులంతా కలిసి మొత్తంగా 50యూనిట్ల బ్లడ్ డోనేట్ చేసారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రమాద బారిన పడిన వారికీ, అత్యవసర సమయంలో ఆపదలో ఆదుకొనేందుకు రక్తం ఎంతో అవసరమని,అత్యవసర పరిస్థి తుల్లో రక్తం అవసరమున్న వారికి రక్త దానం చేయడం ప్రాణదానం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్సా ఆంజనేయులు, రెడ్ క్రాస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట రాజశేఖర్, రెడ్ క్రాస్ మండల చైర్మన్ మల్లెపూల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోలా మల్కారెడ్డి, కాంగ్రెస్ విలేజ్ అధ్యక్షులు బంజ కామప్ప పటేల్, బీజేపీ అసెంబ్లీ ఇం చార్జ్ కూరెళ్ల శ్రీధర్, కాంగ్రెస్ యూత్ మండల ప్రసిడెంట్ రంజిత్, రెడ్ క్రాస్ ల్యాబ్ టెక్నీషన్, జాగృతి అసెంబ్లీ కన్వీనర్ న్యావనంది శ్రీకాంత్,కందునురి నవీన్ గౌడ్,బచ్చు భాగేశ్వర్, శ్రీకాంత్, శేఖర్,రూపేష్ గౌడ్,సందీప్,సతీష్,రెడ్ క్రాస్ సిబ్బంది,యువకులు పాల్గొన్నారు.

## సమ్మె సన్నాహక సదస్సును జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మే 20న దేశవ్యాపిత సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం కోసం జిల్లాలోని కార్మిక సంఘాల జేఏసీ సమావేశం ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఏఐటియుసి, సిఐటియు, టీయుసీఐ జిల్లా కార్యదర్శులు ఎన్. దాసు, వై. ఓమయ్య, నూర్జహాన్, ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ 3వసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే, పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చే నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు పూనుకుంటున్నాడన్నారు.కార్మికులకు చాలీచాలని జీతాలతో, పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని, పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను నిరసిస్తూ 2025 మే 20 నాడు జరిగే "దేశవ్యాపిత కార్మిక ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని ఏప్రిల్ 23 నాడు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే "సమ్మె సన్నాహక సదస్సు" ను విజయవంతం చేయాలని పిలుపు నిస్తున్నామన్నారు. టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాల వారియర్స్ మాల మహానాడు ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం రామకృష్ణాపురం అంగన్వాడి కేంద్రం నందు మాల వారియర్స్ ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ పాల్గొని పిల్లలకు ప్లేట్లు గ్లాసుని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ తిరుపతి గోవిందరావు, గ్రామ సెక్రటరీ మురళి పాల్గొని అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి పాగ యోనా, ఉల్లోజి రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు పోతురాజు కమలాకర్, కరాటే వేణు, అంగన్వాడి టీచర్ చంద్రకానీ అనిత, ఆయా పోతురాజు సావిత్రి అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లి మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..


టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎస్సీ సబ్ ప్లాన్ కింద 1.70కోట్ల సీఆర్ఆర్ నిధులు మంజూరు చేశారని, ఇందులో భాగంగా జాన్కంపేట్, ఎడపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టను న్నారని దీనికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## జాన్కంపేటలో పెద్దమ్మ బోనాల ఫ్లెక్సీ తొలగింపు పై వివాదం..

**జిపి ముందు నిరసన వ్యక్తం చేసిన ముదిరాజులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించడం పట్ల వివాదాస్పదంగా మారింది. ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని బోధన్-నిజామాబాదు ప్రధాన రహదారిపై గాంధీ, అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రధాన కూడలిలో ముదిరాజ్ కులస్తులు ఏర్పాటుచేసిన పెద్దమ్మ తల్లి బోనాల ఫ్లెక్సీని స్థానిక పంచాయతీ సిబ్బంది తొలగించారు దీంతో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు యువకులు పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బందిని నిలదీశారు గ్రామపంచాయతీ ముందు నిరసన చేపట్టారు.సమాచారం అందుకున్న సెక్రటరీ ప్రేమ్ దాస్ అక్కడికి చేరుకొని సిబ్బంది తప్పిదం వల్ల ఫ్లెక్సీ తొలగించడం జరిగిందని నూతన ఫ్లెక్సీని తయారు చేయించి ఆ స్థలంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

## లయన్స్ కంటి హాస్పిటల్ వైరా వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

లయన్స్ కంటి హాస్పిటల్ వైరా వారి ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామం నందు పంచాయితీ కార్యాలయంలో 16/04/2025 బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కావున గ్రామ ప్రజలందరూ ఈ యొక్క చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని కోరినారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కిలారి రామారావు వయసు 70 గుండెపోటు రావడంతో అర్ధరాత్రి మరణించినారు. రామారావుకు కోడలు, కూతురు, అల్లుడు మనవళ్ళు , మనవరాలు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపినారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామానికి చెందిన డీలర్ జెల్లా పుల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించారు వారి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబసభ్యులకి రూ.50,000 ఆర్థిక సహాయంని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ జిల్లా అధ్యక్షుడు ఎలుగల రాజయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్, జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఐతరాజు యాదయ్య, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారాయణపురం మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య, ఐఎంజి పాయింట్ అధ్యక్షుడు శ్రీ సూర్వి వెంకటేష చౌటుప్పల్ డీలర్లు రేవల్లి సత్యం, వెన్ రెడ్డి సురేష్,గుమ్మడి రాజశేఖర్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్ తెలుకుంట్ల రాజేశ్వర్, బొజ్జ వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి కె జె ఎల్ %ం% లలిత ఇండస్ట్రీస్ పెద్ద మల్లారెడ్డి వారు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి గ్రామ పంచాయతీ ఈవో లక్ష్మి, మాజీ ఎం పి టి సి సత్తూరి రాజలింగం, కోడూరు సాయ గౌడ్, యూత్ నాయకుడు సత్తురి రాకేష్, సత్తురి సిద్ద రాములు, ఏరువ ధనరాజ్, లొట్ట లింగం, సిద్ధం ఎల్లేష్, స్వామి, గోల్కొండ స్వామి, గోల్కొండ బాల్ లింగం, రాచకొండ రాజు, నాయకులు నాలిక రాజు, ఆకుల స్వామి, సల్మెడ బాబు,వంగూరు వెంకటేష్ కుమార్, మహిళా సంఘ సభ్యులు ,అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఏఎస్ఐ జగదీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
16-04-2025


# పింక్ బుక్‌లో రాసుకుంటున్నాం..

- కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడేవారిని వదిలిపెట్టేదే లేదు
- కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు
- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు - ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





మా పార్టీ నేతలను ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం.. మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ, ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలి అని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలనీ, తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదనీ, నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ, స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఒకేఒక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు. అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైందనీ, ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించామన్నారు. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారన్నారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌దనీ, ఎవరో భిక్ష పెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుంది అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.ఇవిగో కేసీఆర్ ఆనవాళ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని చెప్పడానికి ఇదిగో ఆనవాళ్లు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం సమీపంలో మంజీరా నదిపై నిర్మించిన చింతల నాగారం చెక్ డ్యాం ను ఆమె సందర్శించారు. మండు వేసవి లోనూ మత్తడి దుంకుతున్న ఈ చెక్ డ్యాం కేసీఆర్ తెలంగాణ ను పచ్చబడేయడానికి పడ్డ తపనను గుర్తు చేస్తుందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో మంజీరా నదిపై ఇలాంటి నాలుగు చెక్ డ్యాంలు నిర్మించి రైతులు వాన కోసం ఎదురు చూడకుండా పంటలు పండించుకునేలా కేసీఆర్ చేశారన్నారు. ఈ ఒక్క చెక్ డ్యాం పై ఆధారపడి 1600 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం

చింతకాని ఎస్సై నాగుల్ మీరా.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

అంబేద్కర్ జయంతి సందర్భంగా బొప్పారంలో ఏర్పాటుచేసి జయంతి వేడుకల్లో ఎస్సై బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్నట్టు అందరూ సమానంగా సమాన హక్కులతో జీవించాలి. భవిష్యత్ తరాలు విద్యను అభ్యసించాలని విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని,బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను అందరూ సమానంగా అనుభవించాలని అంబేద్కర్ యొక్క పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం ఇలాగే ఘనంగా జరుపుకోవాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది.ఈ కార్య క్రమంలో అంబేద్కర్ యూత్ బొప్పారం మహిళలు చిన్నలు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బోధి సత్వ డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘనమైన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పాతర్లపాడు అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సంబరాలు చేసుకోవడం జరిగింది.పాతర్లపాడుఅంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలు చల్లి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిదులుదారేల్లి సురేష్,పేంటి రాంబాబు లు మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు హక్కును బహుజన సమాజం అయిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ లు ఎప్పుడైతే వారి ఓటును వారు వేసుకొని రాజ్యాధికారంలోకి వస్తారో ఆనాడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో దారేల్లి రమేష్,చెరుకుపల్లి కొండలు, అంబెడ్కర్ విగ్రహ కమిటీ సభ్యులు,పాతర్లపాడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన బీజేపీ నాయకులు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని వారి పాపపు చేతులతో తాకినందుకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నుంచి గ్రామ స్థాయి బిజెపి కార్యకర్త వరకు అంబేద్కర్ ను అవమానించి, అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ గురించి అవకులు చెవాక్కులు మాట్లాడితే ప్రధానిగా మోడీ మందలించలేదని, అంబేద్కర్ పేరు కంటే దేవుడి పేరును తలుచుకుంటే పుణ్యం వస్తుందని, అమిత్ షా అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన తీరు దేశం మొత్తం చూసిందని, నిజానికి అంబేద్కర్ సబ్బండ వర్గాల ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చారని, అందుకే దేవుడు లాంటి అంబేద్కర్ పేరును జపం చేస్తారన్నారు. ఆయన చేసిన సేవలు, ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ ప్రజలు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, అమిత షా పై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని, దీనివల్ల బీజేపీకి అంబేద్కర్ పై చితశుద్ధి లేదని అర్థమవుతుంది అని అన్నరు. హత్యచేసిన వారే సానుభూతి తెలిపినట్టు రాష్ట్ర స్థాయిలో బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలు శుద్ధి చేశారన్నారు. సిగ్గుండాలి బిజెపి నాయకులకు అంబేద్కర్ విగ్రహాలను తాకినందుకు, బీజేపీ నాయకుల పాపపు చేతులతో అంబేద్కర్ ను తాకారు కావున అంబేద్కర్ కు వారి పాపలు తలకూడదని ఈ రోజు అంబేద్కర్ విగ్రహ శుద్ధి చేయడం జరిగిందని,బీజేపీ అంబేద్కర్ ను తక్కువ చేసి చూపే ప్రయత్నాన్ని తిప్పి కొడతాం అని, జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ముందుకు తీసుకెళ్తూ అంబేద్కర్ ఆశయాలను వివరిస్తామని, బీజేపీ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్ ను అవనించిన అమిత్ షా మాటలు కండిస్తూ, బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలను తాకి పాపం చేసినందుకు ఈ రోజు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేయడం జరిగిందని, రాజ్యాంగాన్నీ మార్చి అంబేద్కర్ పేరును రూపుమాపాలని బీజేపీ కుట్ర చేస్తుందని, మహనీయుల త్యాగాన్ని పిల్లలు బోధించి వారి ఆశయాలు ఆలోచనలు ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన అన్నారు. బీజేపీ అహంకారపూరిత పనులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, విజయ్ పాల్ రెడ్డి, సుమన్, వినోద్ బోటి, సంగెం సాయిలు, కేశ మహేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటిని కలిసిన కన్నెబోయిన



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు కన్న బోయిన సీతారామయ్య రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ ఆఫీసులో కలిసినారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలతో పాటు మండలంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. గ్రామశివారులోని పెద్దమ్మ ఆలయంలో మహిళలు,సంఘ సభ్యులు పూజలు ప్రత్యేక నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.పాడి పంటలు,తమ కుటుంబాలను సుఖసంతోషాలతో ఉంచాలని అమ్మవారికి మొక్కులు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా గ్రామ శివారుల్లో గలపెద్దమ్మ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ముదిరాజ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఏరులై పారుతున్న మద్యం

- మద్య మత్తులో జోగుతున్న మద్యం ప్రియులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఉదయం 5 గంటల నుండి మద్యం ప్రియులు బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు, చాయ్ హొటలలో అడ్డగా మార్చుకొని మద్యం సేవిస్తున్నారు. పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నాయి. క్వాటర్ బాటిల్ పై రూ.20 నుంచి రూ.30లు అధికంగా వసూలు చేస్తున్నారు. గ్రామంలో మద్యం విక్రయాలు ఏరులై పారుతుండటంపై ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నా, ఎక్సైజ్ అధికారులు ఈ అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండతో మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని. అర్ధరాత్రి వరకు ఈ దందా బహిరంగంగానే కొనసాగుతుండటంతో, మద్యం సేవించిన వారు మత్తులో పడిపోతూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ బెల్ట్ షాపులపై వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతుండగా, ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉత్కంఠ పోరులో సూపర్ విక్టరీ.. రికార్డు సృష్టించిన పంజాబ్

ఐపిఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ జట్టు మరో అరుదైన రికార్డు సృష్టించింది. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన లోస్కోరింగ్ మ్యాచ్‌లో పంజాబ్ అనూహ్య విజయం సాధించింది. 112 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాను కేవలం 95 పరుగులకే కుప్పకూల్చింది. దీంతో 16 పరుగుల తేడాతో పంజాబ్ ఘన విజయం సాధించింది. అయితే, ఐపిఎల్ లో ఇంత తక్కువ స్కోరు(111) చేసినా గెలుపొందిన తొలి జట్టుగా పంజాబ్ అరుదైన ఘనత సాధించింది. కాగా, గతేడాది కోల్ కతాపై 262 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.4 ఓవర్లలోనే పంజాబ్ ఛేదించింది. దీంతో ఒకే జట్టుపై అత్యధిక స్కోరును ఛేదించి.. అత్యల్ప స్కోరును కాపాడుకున్న జట్టుగా పంజాబ్ నయా రికార్డు నెలకొల్పింది. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తర్వాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాను పంజాబ్ బౌలర్లు 15.1 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూల్చి జట్టుకు అద్భుత విజయం సాధించి పెట్టారు. ఓపెనర్లు డికాక్ (2), సునీల్ నరైన్ (5)లు సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటయ్యారు. కెప్టెన్ అజింక్య రహానె (17) కూడా నిరాశ పరిచాడు. అంగరిష్ రఘువంశీ (37) ఒక్కడే కాస్త మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. వెంకటేశ్ అయ్యర్ (7), రింకూ సింగ్ (2) విఫలమయ్యారు. రమణ్‌దీప్ సింగ్ (0), వైభవ్ అరోరా (0), హర్షిత్ రాణా (3) కూడా తేలిపోయారు. రసెల్ (17) కాస్త పోరాడినా ఫలితం లేకుండా పోయింది. పంజాబ్ బౌలర్లలో చాహల్ నాలుగు, జాన్సన్ మూడు వికెట్లు తీశారు.

